నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

11న మహిళా అభ్యర్థులకు జాబ్‌మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 11 టాస్క్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన జీఎల్‌ఐటీజెడ్ కార్ప్ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా.అతీక్ బేగం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఉద్యోగానికి 10వ తరగతి లేదా ఇంటర్ లేదా డిగ్రీ పూర్తి చేసుకున్న మహిళ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. వారికి 18 నుండి 27 సంవత్సరాల వయస్సు ఉండాలని, ఎంపికైన వారికి నెలకు రూ.15వేల జీతంతో పాటు మధ్యాహ్న భోజనం, హైదరాబాద్‌లో రవాణా సౌకర్యం, హాస్టల్ వసతికి అలవెన్సులు ఉంటాయని పేర్కొన్నారు. మహిళా అభ్యర్థులు కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డుతో 11న ఉదయం 10 గంటలకు కళాశాల ప్రాంగణంలో హాజరు కావాలని సూచించారు. వివరాలకు టీఎస్.కేసి కో-ఆర్డినేటర్ డా. కోటయ్య, మెంటర్ చైతన్య 9885762227 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మాలీ మహా సమ్మేళనానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

మాలీ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని యాదవ సంఘం భవనంలో నిర్వహిస్తున్న మహా సమ్మేళనం కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి రూ.5,000 ఆర్థిక సాయం అందించారు. మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుకుమార్ పెట్కులేకు అందజేసిన ఆయన సంఘం సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహాయ సహకారాలను అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇందులో మాలీ సంఘం బేల మండల అధ్యక్షుడు మురళీ నాగసే, జిల్లా అధ్యక్షుడు విజయ్, కిషన్ ఉన్నారు.



అంతా అయోమయం..!

- సంక్షేమ పథకాల కోసం ఆతృతగా ఎదురుచూపులు
- మండలానికో గ్రామానికే మంజూరు పత్రాల పంపిణీ
- మిగతా పల్లెలు, వార్డుల్లో కనిపించని పరిస్థితి
- ఎప్పుడిస్తారో ప్రభుత్వం, అధికారుల నుంచి స్పష్టత కరువు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు

ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలుపై సర్వత్రా సందిగ్ధం నెలకొంది. కేవలం ఎంపిక చేసిన గ్రామాలకే మంజూరుపత్రాలు అందించడం..మిగితా గ్రామాల పరిస్థితిపై ఇంకా ఎటూ తేల్చకపోవడంతో లబ్ధిదారుల్లో అసంతృప్తికి కారణమవుతోంది. మండలానికో గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేయడం..వాటిలోనూ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం మూలంగా తీవ్ర నిరాశకు గురవుతున్నారు. మిగితా గ్రామాలకు ఎప్పుడిస్తారో కూడా అటు ప్రభుత్వంతో పాటు ఇటు అధికారులకు కూడా స్పష్టత లేకుండా పోయింది. దీంతో ఆయా పథకాల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల్లో అయోమయం నెలకొంది. ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, రైతుబంధు పథకాలను జనవరి 26న ఘనంగా ప్రారంభించినప్పటికీ అమలులో మాత్రం అలసత్వం కనిపిస్తున్నట్లు స్పష్టమవుతోంది. కేవలం మంజూరుపత్రాలు అందించారే తప్పితే నిధులు ఎప్పుడిస్తారో స్పష్టత లేకపోవడంతో లబ్ధిదారులు నిరాశకు గురవుతున్నారు.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీల పేరిట కొన్ని పథకాలను అమలు చేసింది. గృహజ్యోతి, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేయగా.. వీటికి తోడుగా మరో నాలుగు కీలకమైన పథకాలకు అంకురార్పణ చేసింది. ప్రజాపాలన పేరిట గ్రామాల్లో సభలు నిర్వహించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అనంతరం వాటిని క్షేత్రస్థాయిలో విచారించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. కానీ కిందటి నెలలో ఈ పథకాలను లాంఛనంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం మండలానికో గ్రామాన్ని మాత్రమే ఎంపిక చేసింది. వీటిలో ఇందిరమ్మ ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతుబంధు, రేషన్‌కార్డుల మంజూరుకు సంబంధించిన పత్రాలు అందించారు. ఇందులో రైతులకు రైతుబంధు డబ్బులు జమ చేయడం మినహా మిగితా పథకాలకు కేవలం మంజూరుపత్రాలు మాత్రమే అందించారు. మిగితా గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక చేపట్టినప్పటికీ వారికి మాత్రం పంపిణీ చేయలేదు. ఎప్పటి వరకు అందజేస్తారో కూడా తెలియని పరిస్థితి ఉంది. స్థానిక అధికారులను అడిగినా స్పష్టమైన సమాధానం చెప్పలేని పరిస్థితి ఉందని లబ్ధిదారులు వాపోతున్నారు.

ఆ గ్రామాల్లో ఎప్పుడిస్తారో..?

ఉమ్మడి జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలకు మాత్రమే కాకుండా మిగితా వాటిలో ఎప్పటి వరకు మంజూరుపత్రాలు అందజేస్తారో స్పష్టత రావడం లేదు. ఈ విషయమై కిందిస్థాయి అధికారులకు కూడా స్పష్టత లేకపోవడంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో రేషన్‌కార్డుల కోసం 18,741మందిని చేయగా.. ఆత్మీయ భరోసా కింద 24,438మందిని ఎంపిక చేశారు. ఇందిరమ్మ ఇండ్లకోసం సైతం వేల సంఖ్యలో ఎంపిక చేసినప్పటికీ తొలి విడతలో నియోజకవర్గానికి 3500మంది చొప్పున మాత్రమే పంపిణీ చేయాల్సి ఉండటంతో అధికారులు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం లబ్ధిదారుల ఎంపిక ఇంకా పూర్తికానట్లు తెలుస్తోంది. మరో వారం రోజుల వరకు సమయం పట్టే అవకాశం ఉందని అధికారవర్గాలు చెబుతున్నాయి. రైతుబంధు కింద జిల్లాలో 2111 ఎకరాలు సాగుకు యోగ్యం లేనట్లు అధికారులు గుర్తించారు. సాగు చేస్తున్న 1.56లక్షల మంది రైతులకు రూ.326.74 కోట్లు నిధులు జమ చేయాల్సి ఉంది. మరోపక్క మండలానికో ఓ గ్రామంలో మాత్రమే ఆయా పథకాలకు సంబంధించి మంజూరుపత్రాలు అందించారు.

లబ్ధిదారుల్లో ఆతృత..!

ప్రస్తుతం వేలాది మంది లబ్ధిదారులు ప్రభుత్వ పథకాల కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఏండ్ల నుంచి సొంతిళ్లు లేని పేదలు అనేక మంది ఉండటంతో వారంతా ఇంటి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వీటితో పాటు రేషన్‌కార్డులది సైతం అదే పరిస్థితి ఉంది. ప్రభుత్వం తొలుత మీసేవలో దరఖాస్తులకు అవకాశం కల్పించినా వెంటనే ఆ ప్రకటన తొలగించడంతో నిరాశకు గురవుతున్నారు. ఇది వరకే ప్రజాపాలన సభల్లో స్వీకరించిన వాటికి మంజూరుచేస్తారని అధికారులు చెబుతున్నారు. మరోపక్క ఆత్మీయ భరోసా కోసం అనేక మంది నిరుపేదలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ డబ్బులు వస్తే ఆర్థికంగా చేదోడుగా ఉంటాయని భావిస్తున్నారు.

మరోపక్క రైతుబంధు డబ్బులు ఇప్పుడిప్పుడే ఖాతాల్లో జమ కావడం కొంత ఊరటనిచ్చే అంశంగా మారింది. ప్రస్తుతం ఎకరం భూమి కలిగిన రైతులకు ఖాతాల్లో జమ అవుతుండగా.. మిగితా రైతులు తమకు కూడా వస్తాయనే ఆశతో ఉన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టిసారించి ఈ పథకాలు అమలులో ప్రక్రియ వేగవంతం చేయడంతో పాటు లబ్ధిదారులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.



పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రం అందజేస్తున్న కలెక్టర్ రాజర్షి షా(ఫైల్)

గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర వాల్‌పోస్టర్లు విడుదల



నవతెలంగాణ - కాసిపేట

మండలంలోని కొండాపూర్ యాప వద్ద ఆదివాసుల ఆరాధ్య దైవం గాంధారి ఖిల్లా మైసమ్మ మహా జాతర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆదివాసీ నాయక్ పోడ్ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరిగే జాతరకు అన్ని తెగల ఆదివాసులు సబ్బండ వర్గాలు కుల మతాలకతీతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకోపోడ్ సేవా సంఘం మండల ప్రధాన కార్యదర్శి మేంద్రపు రాజయ్య, ఉపాధ్యక్షులు మంగ శ్రీకాంత్, గౌరవాధ్యక్షులు మడావి గంగారాం, గుండా రాజ్‌కుమార్, కొడప భీంరావు, సక్రు నాయక్ పాల్గొన్నారు.

నందీశ్వర విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని గిరిజన గ్రామమైన నందిగామ శివారులో నూతనంగా నిర్మించిన శ్రీ నందీశ్వర విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మాజీ డిసిసిబి చైర్మన్ ముడుపు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేద పండితుల నడుమ విగ్రహాలను ప్రతిష్ఠించారు. శివలింగాన్ని గిరిజనుల సాంప్రదాయ వాయిద్యాలతో ఊరేగింపుగా తీసుకొచ్చి కోనేరులో ఉంచారు. అనంతరం యజ్ఞశాలలో హోమం నిర్వహించారు. వివిధ గ్రామాల దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు. మాజీ విజయ డెయిరీ చైర్మన్ లోక భూమారెడ్డి హాజరై పూజలు చేశారు. ఆలయ విశిష్టతను గ్రామస్తులు అతిథులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ గ్రామ పెద్దలు కోవ లక్ష్మణ్, పల్లి-కే మాజీ సర్పంచ్ రమేష్‌రెడ్డి, ముడుపు ప్రేమేందర్‌రెడ్డి, ముడుపు కేదారేశ్వర్‌రెడ్డి, ముడుపు మౌనిష్‌రెడ్డి, సురేందర్, సిడాం శంభు, మెస్రం జలపతిరావు వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

అవినీతిమయమైన ఆప్ పార్టీని ప్రజలు తిరస్కరించారు

- బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

అవినీతి మయమైన ఆప్ పార్టీని ప్రజలు తిరస్కరించారని బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేశ ప్రజలు మోదీ నాయకత్వాన్ని బలపరిస్తున్నారని, ఈ ఎన్నికలతో అది స్పష్టమవుతోందని పేర్కొన్నారు. రోజురోజుకు కాంగ్రెస్ పార్టీ కనుమరుగౌతోందన్నారు. గతంలో ఆప్ పార్టీ తప్పుడు హామీలతో, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనడంతో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారన్నారు. గతంలో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పట్ల ఆ ప్రభుత్వాన్ని ప్రజలు ఎలా గద్దె దించారో, ప్రస్తుతం ఢిల్లీ ఎన్నికల్లో కూడా ప్రజలు అలాంటి తీర్పే ఇచ్చారని తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ రూరల్ మండలంలోని అంకోలి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ పొన్నం సాయికుమార్ తన జన్మదినం సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పాఠశాల ఎంఈఓ నర్సయ్య ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాహుల్, సాయిగౌడ్, కిరణ్, గోపి, వంశీ, రుద్ర పాల్గొన్నారు.

రేపటి ధర్నా విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా ఆస్పత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించడంతోపాటు ఇతర సమస్యల పరిష్కారం కోసం సోమవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఉపేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు ధర్నా తర్వాత కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తామని పేర్కొన్నారు.

కార్మికుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలి

- ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి



నవతెలంగాణ - కాసిపేట

కార్మికుల హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి అన్నారు. శనివారం మందమర్రి ఏరియాలోని కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పని చేస్తున్న కార్మికులకు పని ప్రదేశాల్లో సరియైన పనిముట్లు, మెటీరియల్, సేఫ్టీ గ్లౌజ్‌లు, బూట్లు, డబుల్ స్టాఫ్ రేకులు లేవని, అధిక పని భారంతో మానసిక వేదనకు గురి కావాల్సి వస్తోందని తెలిపారు. కోల్ మైన్స్ రెగ్యులేషన్ ప్రకారంగా వర్క్ నార్మ్స్ అమలు పరచాలని, కాసిపేట-2వ గనిలో బొగ్గు ట్రాన్స్‌పోర్ట్ చేసే లారీలు సమయానికి అందుబాటులో లేక డంపింగ్ చెయ్యడంతో బొగ్గు క్వాలిటీ తగ్గి సంస్థకు నష్టం కలుగుతుందన్నారు. వెంటనే పైస్థాయి అధికారులు ట్రాన్స్‌పోర్ట్ విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణిలో పైస్థాయి డైరెక్టర్లు లేక కార్మిక సమస్యలపై డైరెక్టర్ సమావేశాలు నిర్వహించ లేకపోతున్నారని, దీని వల్ల అనేక సమస్యలు పేరుకుపోతున్నాయని తెలిపారు. సింగరేణి సంస్థలో రాజకీయ జోక్యం పెరిగిపోవడం వల్లనే డైరెక్టర్లు, సీఎండీ నియమించే విషయంలో ఆలస్యం జరుగుతుందన్నారు. వెంటనే డైరెక్టర్లను, సీఎండీలను పూర్తి స్థాయిలో నియమించాలన్నారు. పారిశ్రామిక విధి విధానాలపై కార్మికుల హక్కుల కోసం రానున్న రోజులలో సింగరేణి వ్యాప్తంగా సేవ్ సింగరేణి అనే నినాదంతో కార్మికులందరినీ చైతన్య పరిచి రాజకీయ జోక్యాన్ని అడ్డుకుంటామన్నారు. అంతే కాకుండా కొన్ని జాతీయ సంఘాలు అర్థం లేని తప్పుడు ఆరోపణలతో కార్మికులను అయోమయానికి గురిచేస్తూ ఏఐటీయూసీను కించపరిచే విధంగా మాట్లాడడాన్ని ఖండించారు. అనంతరం ఏఐటీయూసీలో 13 మంది ఉద్యోగులు చేరగా నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బ్రాంచ్ ఇన్‌చార్జి చిప్ప నర్సయ్య, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పిట్ కమిటీ ఉపాధ్యక్షులు కొండపల్లి నర్సయ్య, అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ బొడ్డుల వెంకటేష్, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ సుభాష్ చంద్రబోస్, జోగు కేతన్, రాజ కొమురయ్య, రాయలింగు, వేణుగోపాల్, సాగర్, నీలయ్య, నర్సిరెడ్డి, తిరుపతి, సురమల వినయ్ కుమార్, దేవులపల్లి శ్రీనివాస్, రత్నం నవీన్, సురేష్ పాల్గొన్నారు.

నిర్మాణంలో ఉన్న ఇంటిని కూల్చిన అటవీ అధికారులు



నవతెలంగాణ-కౌటాల

మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి అల్లూరి వసంత్ ఇంటికి అటవీ అధికారులు కూల్చేశారు. జే సీబీతో వచ్చిన అధికారులు, సిబ్బంది ఇల్లు ఇల్లు అటవీ శాఖ భూమిలో ఉందని ప్రహరీ గోడతో పాటు ఇంటి పిల్లర్లు పూర్తిగా ధ్వంసం చేశారు. ఇంటి పక్క వాళ్లు లేచి చూసే సరికి వెనుక భాగంలో ఉన్న పిల్లర్లు వదిలేసి వెళ్లిపోయారు. బాధితుడు వచ్చి చూడగా జేసీబీ సహా అధికారులు కనిపించలేదు. దశాబ్ద కాలంగా ఫారెస్ట్ స్థలంలో పేదలు వందలాది ఇండ్లు నిర్మించుకుని ఉంటున్నారు. కొన్ని నెలల నుంచి అధికారులు ఇండ్లకు నోటీసులు ఇస్తున్నారు. ఈ క్రమంలో వసంత్ ఇంటికీ నోటీస్ ఇచ్చారు. నిర్మాణ ఆపేసినా ఇలా అర్ధరాత్రి ఇంటిని కూలగొట్టడంపై బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు పగబట్టి ఇలా తనకు నష్టం చేశారని ఆరోపించాడు. ఫారెస్ట్ ఆఫీసర్లపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేళ్ల నుంచి అధికారులు ఇలా చేయలేదని, తమను అటవీ భూమిలోకి వెళ్లొద్దని బౌండ్రీ కూడా తవ్వించారని చెప్పారు. పక్కా ఇండ్లు కట్టుకున్న తమకు ప్రభుత్వం రోడ్లు, నీళ్లు, కరెంట్ సౌకర్యం కల్పించారని పేర్కొన్నారు. ఈ విషయమై కౌటాల సెక్షన్ ఆఫీసర్ తులసీదాస్‌ను వివరణ కోరగా అర్ధరాత్రి ధ్వంసం చేసింది నిజమేనని, పగటి పూట కూలిస్తే అందరొచ్చి అడ్డుపడతారంటూ సమాధానం ఇచ్చారు. ఆ కాలనీ మొత్తం ఫారెస్ట్ భూమిలోనే ఉందని పేర్కొన్నారు.

పాఠశాలను సందర్శించిన డీఈఓ



నవతెలంగాణ-నిర్మల్‌రూరల్

లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్ ప్రాథమిక పాఠశాలను శనివారం డీఈఓ పి.రామారావు సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పరిశీలించారు. విద్యార్థుల ఎఫ్ఎల్ఎన్ సామర్థ్యాలను, మధ్యాహ్న భోజనం, మూత్రశాలలు పరిశీలించారు. ప్రధానోపాధ్యాయునికి అదనపు మూత్రశాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అశోక్ వర్మ, జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డ్ సహాయ కార్యదర్శి భానుమూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఔరంగజేబు కాలం నాటి వెండి నాణేలు లభ్యం



నవతెలంగాణ-ముథోల్

మండల కేంద్రంలోని బోయిగల్లీలో ఓ వ్యక్తి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కోసం పునాది పనులు చేపడుతుండగా ఔరంగజేబు కాలం నాటి 92నాణేలు బయటపడ్డాయి. మారుతి తన పశువుల పాక తొలగించి నూతన ఇంటి నిర్మాణం కొరకు శుక్రవారం పునాది పనులు కూలీలతో చేపడుతున్నాడు. పునాది తవ్వుతుండగా మట్టి కుండా గడ్డపారకు తగిలి అందులోంచి నాణేలు బయట పడ్డాయి. యజమాని ఈ విషయాన్ని ఎస్ఐ సంజీవ్‌కు తెలిపారు. శనివారం ఎస్ఐ, తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ నారాయణ పటేల్ స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. సంబంధిత నాణేలను తహసీల్దార్ శ్రీకాంత్‌కు అప్పజెప్పారు. పంచనామా నిర్వహించి నాణేలను స్వాధీనం పరుచుకొని ఉపకోశాధి కార్యాలయంలో డిపాజిట్ చేస్తున్నట్లు తహశీల్దార్ తెలిపారు. పురాతన కాలం నాటి నాణేలని ఊర్లో తెలియడంతో ప్రజలు వాటిని చూడడానికి వచ్చారు. ఔరంగజేబు కాలం నాటివని పలువురు పేర్కొన్నారు.

నాణ్యమైన విద్యనందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి



ఆదిలాబాద్‌టౌన్ : బోధన అభ్యసన పరికరాలను వినియోగించుకుంటూ నాణ్యమైన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈఓ ప్రణీత అన్నారు. శనివారం గజిబెడ్ నంబర్-1 పాఠశాలలో ఉపాధ్యాయులకు డిజిటల్ బోధనలో భాగంగా ఐఎఫ్.పీ, ఎంఎల్ఎస్‌పై శిక్షణ నిర్వహించారు. దీన్ని డీఈఓ ప్రారంభించారు. మాస్టర్ ట్రైనర్లు ఎం.సవితదేవి, ఎస్.నిరోజన డిజిటల్ బోర్డుపై ఏ విధంగా బోధించాలో వివరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ డిజిటల్ బోధనలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనలు చేయాలన్నారు. మారుతున్న కాలంతో పాటు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం విద్య వ్యవస్థలో చాలా అవసరమన్నారు. శిక్షణలో నేర్చుకున్న వాటిని తరగతి గదుల్లో విద్యార్థులకు తెలియజేస్తూ వారిలోని సృజనాత్మకను బయటకు తీసేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి సుజాత్‌ఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-నస్పూర్

శాసనమండలి ఎన్నికల దృష్ట్యా అధికారులు ఎన్నికల పనులలో నిమగ్నమై ఉంటున్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేశామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కోడ్ ముగిసేంత వరకు ప్రజావాణి నిలిపేశామని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

మందిర నిర్మాణానికి స్థలం కేటాయింపు



నవతెలంగాణ-నిర్మల్‌టౌన్

నిర్మల్ జిల్లా వైయస్సార్ కాలనీలోని రాంజీగోండ్ గల్లీలో హనుమాన్ దేవాలయం, ఆదివాసీ దేవత మందిర నిర్మాణం కోసం స్థలం కేటాయించాలనే తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి మేరకు రెవెన్యూ అధికారులు స్పందించి, తగిన స్థలాన్ని సేకరించారు. ఈ స్థలంలో నేడు గద్దె కట్టి మందిర నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, రెవెన్యూ అధికారుల నిర్ణయాన్ని అభినందిస్తోంది. ఆదివాసీ సమాజ ఆత్మగౌరవం, ఆధ్యాత్మిక అభివృద్ధికి ఈ ఆలయ నిర్మాణం ఎంతో కీలకం కానుంది. కార్యక్రమంలో, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పంద్రం ఆనంద్‌రావు పటేల్, ఉయిక భీమ్‌రావు, జిల్లా నాయకులు సోయం సూర్యభాన్, విజయ, సుజాత పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో భీష్మ ఏకాదశి సంబరాలు

నవతెలంగాణ-ఖానాపూర్

గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం భీష్మ ఏకాదశి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీష్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు పరిమి సురేష్ జనరల్ సెక్రటరీ మర్రి రమేష్, డైరెక్టర్లు గడ్డమీది రవి, మెంగు భీమన్న, పెద్ద బోయిలు, ఉషల్‌వార్ లాలు, చంద్ర విలాస్, పరిమి నర్సయ్య, భీమన్న, నవీన్, రమేష్, సాయన్న, భీమరాజం, సురేష్, నర్సయ్య చందు, నరేష్ ఉన్నారు.



క్రీడాకారులకు సరైన వేదికగా జోగు ఆశన్న టోర్నమెంట్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

ఆదిలాబాద్ మండలంలోని చాంద(టి) గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన జోగు బోజమ్మ, ఆశన్న జ్ఞాపకార్థం జోగు ఫౌండేషన్ తరపున మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయ్యారు. టోర్నమెంట్‌ను టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. మొదట క్రీడా ప్రేమికులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రీడాకారులతో కలిసి బ్యాట్ బాల్ చేతపట్టి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన క్రీడా స్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాజీ మంత్రి జోగు రామన్న క్రీడాకారులకు కల్పిస్తున్న అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోవడం జరుగుతుందన్నారు. రామన్న స్ఫూర్తితో బోథ్ నియోజకవర్గంలో సైతం వివిధ క్రీడల్లో ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఆదిలాబాద్ సీనియర్ క్రీడాకారుడు హిమతేజ ఇలాంటి వేదికల ద్వారానే నేడు బీసీసీఐ క్రికెట్ స్థాయిని అందుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

విద్యుత్ ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని టీవీఏసీ రాష్ట్ర జేఏసీ చైర్మెన్ ఈశ్వర్ రావ్ అన్నారు. శనివారం జేఏసీ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖకార్యాలయ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈనెల 20న ఫిబ్రవరిలో బడ్జెట్‌లో కన్వర్షన్ బిల్లును ప్రవేశ పెట్టెలా కాంగ్రెస్ చూడాలని, లేని పక్షంలో సమ్మె చేపడుతామన్నారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావ్ మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గతంలో కాంగ్రెస అధికారంలోకి రాకముందు రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. సంవత్సర కాలం పాలన పూర్తయిన ఎలాంటి చర్యలు లేవన్నారు. గత ప్రభుత్వం రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఇప్పటి ప్రభుత్వం కూడా హామీని అమలు చేయడం లేదన్నారు. ఈనెల 20 నుంచి ప్రవేశపెట్టే బడ్జెట్ సమావేశాల్లో తమకు న్యాయం చేయాలని, లేని పక్షంలో సమ్మె చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ వైస్ చైర్మెన్ వజీర్, ఫైనాన్స్ కార్యదర్శి సదానంద్, సలీంపాషా, చంద్రయ్య, సంజీవ్ రాథోడ్, సతీష్ పాల్గొన్నారు.

చుట్టపు చూపులకు వచ్చి అనంత లోకాలకు...



నవతెలంగాణ-ఇచ్చోడ

చుట్టపు చూపులకు వచ్చిన ఓ కుటుంబం ప్రమాదంలో భార్య అక్కడికక్కడే దుర్మరణం చెందగా, భర్తకు తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని జున్ని క్రాస్ రోడ్డు 44వ జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం... మహారాష్ట్ర రాష్ట్ర, చంద్రాపూర్ జిల్లా, జీవితి మండలం, ఫుడ్‌చాందూర్ గ్రామానికి చెందిన అంకుష్ గాయక్వాడ్, అతని భార్య జ్యోతి(29), పిల్లలు అదీప్, అనన్యతో కలిసి మండలంలోని జున్ని గ్రామంలోని బంధువుల ఇంటికి చుట్టపు చూపులకు కోసం వచ్చిన కుటుంబం రోడ్డు ప్రమాదంలో చిన్నాభిన్నం చేసింది. జున్ని క్రాస్ రోడ్డు సమీపంలో 44వ రహదారి పైన రాత్రి అందజా 9గంటల సమయంలో బస్‌లో నుంచి దిగి తన బంధువుల ఇంటికి రోడ్డు దాటి జున్నికి నడిచి పోయే సమయంలో గుర్తు తెలియని కారు అంకుష్, జ్యోతిలను ఢీకొట్టింది, దీనిలో అంకుష్‌కు రక్తస్రావంతో తీవ్ర గాయాలయ్యాయి, జ్యోతి అక్కడికక్కడే మృతి చెందింది. గాయపడిన వారిని రిమ్స్‌కు తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి



నవతెలంగాణ-కుభీర్

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఉన్న ప్రతి ఒక కార్యదర్శులు పూర్తి స్థాయిలో ఇంటి పన్నులను వసూలు చేసేలా కృషి చేయాలని ఎంపీడీఓ నవనీత్ కుమార్, ఎంపీఓ మోహన్ సింగ్ సూచించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం మండల పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మోహన్‌సింగ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులను 100శాతం వసూలు చేసేందుకు కృషి చేయాలని అన్నారు. అదే విధంగా గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశీలించి మురుగు కాలువలు, సానిటేషన్, నీటి సదుపాయం ప్రజలకు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దీంతో పాటు రానున్న ఎన్నికల పైన కార్యదర్శులకు అవగహన కల్పించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు విజయ్ కుమార్, ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను సిద్ధం చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



నవతెలంగాణ-నిర్మల్

వనమహోత్సవం కార్యక్రమం ప్రారంభం నాటికి నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను సిద్ధం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శనివారం దిలావర్‌పూర్ మండలంలోని న్యూలోలం గ్రామంలో పర్యటించారు. మొదట గ్రామంలో నర్సరీని సందర్శించి, నర్సరీలో పెంచుతున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సంవత్సరం వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభోత్సవం నాటికి మొక్కలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలకు నీరు, పోషకాలను అందిస్తూ, మొక్కల ఎదుగుదలను పరిశీలిస్తూ ఉండాలన్నారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యంగా ఉన్నాయని నిర్వాహకులను అభినందించారు. ఎల్లప్పుడు పిల్లలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. అంగన్‌వాడీలో పిల్లలను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పెయింటింగ్స్ తదితర సౌకర్యాలపై అంగన్‌వాడీ టీచర్‌ను అభినందించారు. అంగన్‌వాడీ పరిసరాల్లో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలన్నారు. చిన్నపిల్లలతో కాసేపు సరదాగా గడిపారు. ఆ తర్వాత గ్రామంలోని చెత్త సెగ్రిగేషన్ షెడ్డును పరిశీలించి, పలు సూచనలు చేసి, సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమాలలో నిర్మల్ సీడీపీఓ నాగమణి, పంచాయతీ కార్యదర్శి శ్రావణ్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మహేష్, అంగన్‌వాడీ టీచర్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమాన్ని మరిచిన ఎమ్మెల్యే

- మాజీ మంత్రి జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రజా సంక్షేమాన్ని మరిచి అభివృద్ధిని పక్కదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. కాగా ఎమ్మెల్యే తన కబ్జాల వ్యాపారానికి తొలి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటని అన్నారు. ప్రజా సంక్షేమంలో పూర్తిగా విఫలమైన, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి గులాబీ జెండా ఎగిరెలా శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికల సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే ప్రజల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రిజర్వేషన్లపై ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు పూర్తి అసంతృప్తిగా ఉన్నారని అన్నారు. నేడు ఆదిలాబాద్ నియోజకవర్గంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నేటికీ గ్రామాలలో కొనసాగుతున్నాయని వాటిని స్థానిక కాంగ్రెస్, బీజేపీ నాయకులు మేమే తెచ్చామని గొప్పలు చెప్పుకోవడం ప్రజల్లో హాస్యస్పదం అవుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రౌతు మనోహర్, నారాయణ, యాసం నర్సింగ్‌రావు, మెట్టు ప్రహ్లాద్, సేవ్వా జగదీష్, మార్శెట్టి గోవర్ధన్, చందాల రాజన్న, ప్రమోద్‌రెడ్డి, సతీష్ పవార్, రాక్రె గంబీర్, దేవన్న, మెస్రం పరమేశ్వర్ పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ దత్తత నుంచి తప్పుకున్న ఎస్పీ



నవతెలంగాణ-ముధోల్

బాసర ట్రిపుల్ ఐటీని గత మూడు నెలల కింద దత్తత తీసుకున్న ఎస్పీ, దత్తత నుంచి తప్పుకొన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.... బాసర ట్రిపుల్ ఐటీలో తరచూ గతంలో ఆందోళనలు, విద్యార్థుల ఆత్మహత్యలతో వార్తలకు ఎక్కేది. అయితే గత కొన్ని నెలలుగా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల ట్రిపుల్ ఐటీని దత్తత తీసుకొని ట్రిపుల్ ఐటీ వీసీ సహకారంతో విద్యార్థుల కోసం పలు అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని నింపారు. ఎస్పీ దత్తత తీసుకున్నప్పటి నుంచి ట్రిపుల్ ఐటీలో ఎలాంటి ఆందోళనలు జరగలేదు. విద్యార్థులతో మమేకమై తరచూ ట్రిపుల్ ఐటీలో జరిగే సమావేశాలకు ఎస్పీ ప్రత్యేకంగా హాజరై విద్యార్థులతో మాట్లాడేది. ఏదైనా సమస్య ఉంటే విద్యార్థులు నేరుగా ఎస్పీకే ఫోన్ చేసి చెప్పేవారట. దీంతో ట్రిపుల్ ఐటీలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా ఎస్పీ తగు జాగ్రత్తలు తీసుకున్నారు. పది రోజుల కింద ఎస్పీ ట్రిపుల్ ఐటీ దత్తత నుంచి తప్పుకోని వేరే పాఠశాలను దత్తత తీసుకుంది. ఇది ఇలా ఉండగా ట్రిపుల్ ఐటీలో విద్యార్థులు పరీక్షలు బాగానే రాశారు. అయితే ఇటీవల విడుదల చేసిన ఫలితాల్లో కొంతమంది విద్యార్థులు ఫెయిల్ అయినట్లు ఫలితాలు వచ్చాయి. దీంతో కొంతమంది విద్యార్థులు శుక్రవారం మేము పరీక్షలు బాగానే రాశామని ఎందుకు ఫెయిల్ చేశారని సంబంధిత అధికారిని నిలదీశారు.

రివాల్యుయేషన్‌లో కొంతమంది విద్యార్థులు పాస్ అయ్యారు. దీంతో విద్యార్థులు ఆందోళనకు దిగటం చర్చనీయాంశంగా మారింది. కొద్ది నెలలుగా ప్రశాంతంగా ఉన్న ట్రిపుల్ ఐటీ మరోసారి వార్తలకు ఎక్కటం గమనార్హం. ట్రిపుల్ ఐటీ దత్తత నుంచి ఇటివలే తప్పుకున్నట్టు ఎస్పీ జానకి షర్మిల నవతెలంగాణకు శనివారం తెలిపారు. కడెం మండలంలో ఓ పాఠశాలను దత్తత తీసుకున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు.

బీజేపీ గెలుపుతో జిల్లాలో సంబరాలు

నవతెలంగాణ-ఉట్నూర్

డిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా శనివారం మండలంలోని ఐబీ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని, విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బీజేపీ నాయకులు రితేష్ రాథోడ్ మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడో సారి భారీ మెజార్టీతో విజయం సాధించారని అన్నారు. ప్రజలు గమనించి డిల్లీలో కాషాయ జెండాలు ఎగుర వేశారని అన్నారు. మోదీ చేసిన ఫలితమే నేడు డిల్లీలో గెలుపొందడం సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి : దేశ రాజధాని డిల్లీలో శనివారం వెలువడిన అసెంబ్లీ ఫలితాల్లో బీజేపీ విజయ కేతనం ఎగురవేయడంతో ఆ పార్టీ మండల నాయకులు ఆరెల్లి రాజలింగం, స్వచ్ఛ భారత్ కన్వీనర్ దీపక్ సింగ్ శేఖావత్, రాథోడ్ రాధిక ఆధ్వర్యంలో బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దీపక్ సింగ్ మాట్లాడారు. ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ఉచిత పథకాలకు స్వస్తి పలికారన్నారు. భారత దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్నా మోడీ ప్రభుత్వాన్ని గెలిపించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ముండే రాజు, ఆర్క ఖమ్ము, దేవపూజే మారుతి, మెస్రం తుకారాం, కనక హన్మంతు పాల్గొన్నారు.

తాంసి : డిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో శనివారం భీంపూర్ మండలాధ్యక్షుడు అంకం అశోక్ ఆధ్వర్యంలో భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామంలో టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఢిల్లీ ప్రజలు బీజేపీ నాయకత్వానికి పట్టం కట్టారని అన్నారు. కార్యక్రమంలో భోజన్న, అనిల్, పండరి, దేవన్న, రమేష్ పాల్గొన్నారు.



ఆదిలాబాద్‌టౌన్ : ఢిల్లీ తీర్పే రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రిపీట్ అవుతుందని బీజేపీ నాయకుడు వేదవ్యాస్ పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ విజయం సాధించడం పట్ల పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం ఎదుట ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ పాలనను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారన్నారు. రానున్న కాలంలో బీజేపీ మరిన్ని విజయాలు సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు గందె కృష్ణ, విజయ్, మురళీధర్, కృష్ణ యాదవ్, కరుణాకర్‌రెడ్డి, సుభాష్, రవిరెడ్డి, అర్జున్, రాము, సందీప్, సంతోష్, నిఖిల్, రమేశ్, దత్త, సతీష్ పాల్గొన్నారు.

నిర్మల్‌టౌన్ : ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయభేరి మోగించిన సందర్భంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అవినీతి, స్కామ్‌లు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే ప్రభుత్వాలకు ఈ ఎన్నికలే చెంపపెట్టు అని అన్నారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, స్టేట్ కౌన్సిల్ మెంబెర్ అయ్యన్నగారి రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసెమ్మె రాజు, రాచకొండ సాగర్, కొరిపెల్లి శ్రవణ్ రెడ్డి, నిర్మల్ మండలాధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, కొండాజీ శ్రవణ్, ఏడిపెల్లి నరేందర్, బట్టు లింబాద్రి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

గాంధీ చౌక్‌లో...

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో బీజేపీ ఘనంగా విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో బీజేపీ నాయకులు ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకొని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్ మాట్లాడుతూ మోడీ చేస్తున్న పనులకు ఆకర్షితులై ఢిల్లీ ప్రజలు బీజేపీని గద్దెనెక్కించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసెమ్మె రాజు, డా.మలికార్జున్ రెడ్డి, పట్టణాధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, కౌన్సిలర్ ఏడిపెల్లి నరేందర్, నాయకులు కొండాజీ శ్రవణ్, అజయ్, వెంకటేష్, పతికే రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్ పొందాలి



నవతెలంగాణ-తాంసి

తాంసి, తలమడుగు చుట్టూ పక్కల మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలను పదో తరగతి చదువుకొని ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవాలని శనివారం కళాశాలకు చెందిన సిబ్బంది లింగి ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది మాట్లాడుతూ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంచి బోధనతో పాటు అన్ని సబ్జెక్టులకు సంబంధించిన సిబ్బంది ఉన్నారన్నారు. ఒకేషనల్ సబ్జెక్ట్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రయివేటు కళాశాలకు దీటుగా మన ప్రభుత్వ కళాశాల కూడా ప్రతిరోజు క్రమం తప్పకుండా క్లాసులు కొనసాగడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రమణారెడ్డి అనుపమ మల్లేష్, శశి కుమార్, సంతోష్ ఉన్నారు.

జిల్లా సహకార ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

జిల్లా సహకార ఉద్యోగుల సంఘం డైరీని జిల్లా సహకార అధికారి బి.మోహన్, టీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు సంద అశోక్ కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా సహకార శాఖ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి మాట్లాడుతూ ఉద్యోగులు సహకార శాఖ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సంద అశోక్ మాట్లాడుతూ సహకార శాఖలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. సహకార శాఖ ఉద్యోగుల డైరీ ఉద్యోగులకు ఉపయోగపడే విధంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సహకార ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎ.నవీన్ కుమార్, సెక్రటరీ విక్రాంత్, రాష్ట్ర నాయకులు చిట్ల గంగాధర్, కార్యాలయ పర్యవేక్షకులు ఆత్మరాం, శారద, ఉద్యోగులు సంతోష్, సంజయ్, రజినీకాంత్, అమ్రేష్, దేవేందర్, మహిళా ఉద్యోగులు ఆరతి, లక్ష్మి సుజాత, సవిత, ఆశాజ్యోతి, రజిత, శశికళ పాల్గొన్నారు.

నేటి మాలీ మహా సమ్మేళనం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అఖిల భారతీయ మాలి మహా సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ఏర్పాటు చేసిన మాలి మహా సమ్మేళనం ఫిబ్రవరి 9న జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో జరగనున్నట్టు అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్, పూలే గెస్ట్ హౌస్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. అఖిల భారతీయ మాలీ మహా సంఘం జాతీయ అధ్యక్షులు విలాస్‌రావు పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర, జిల్లా, యువజన, మహిళా విభాగం ఎన్నికలు నిర్వహిస్తారని ఆ తర్వాత నాయిగావ్ సాతార నుంచి సావిత్రిబాయి పూలే వంశానికి చెందిన డాక్టర్ దిలీప్ నేవసే పాటిల్, మానవ హక్కుల సంఘం జాతీయ అధ్యక్షులు శివదాస్ మహాజన్, అఖిల భారతీయ మాలి మహా సంఘం గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్యామ్‌రావు పూలే, అడ్వకేట్ రాజేంద్ర మహాడోలే, కైలాస్ వాగేలతో పాటు సత్యశోధక వివాహాలు జరిపే సత్యశోధక్ రఘునాథ్ డోక్, జాతీయ కార్యవర్గ సభ్యులు భగవంతురావు కోట్రంగే మొదలైన వారు వారి అమూల్యమైన సందేశాలను ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాలి కులస్థులైన క్రియాశీల యువకులు, మహిళలు పెద్దలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాలి మహా సంఘం రాష్ట్ర కోశాధికారి సతీష్ గుర్నులే, జిల్లా అధ్యక్షులు విజయ్ వాడగురే, పట్టణ అధ్యక్షులు శీను ఆచారి, కార్యవర్గ సభ్యులు చౌదరి తులసిరామ్, మోహూర్లే శ్రీను, షెండే గురుదేవ్, ఆత్మరామ్ బెండరే, దీపక్ షెండే పాల్గొన్నారు.

ముగిసిన పూలాజీ బాబా వార్షికోత్సవం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని అంధ్ హర్కాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా కొనసాగుతున్న పూలాజీ బాబా వార్షికోత్సవ కార్యక్రమం శనివారం ఆధ్యాత్మిక చింతనతో ముగిసింది. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆంధ్ ఆదివాసీ భక్తులు పూలాజి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. పూలాజి బాబా సమాజానికి ఇచ్చిన సందేశాన్ని వినిపించారు. ప్రతి ఒక్కరూ బాబా అడుగు జాడలో నడవాలని సూచించారు. నేటి సమాజంలో యువత చెడు వ్యసనాలు విడనాడి, ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సందేశానిచ్చారు. అనంతరం గ్రామస్తులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూలాజి బాబా ట్రస్ట్ అధ్యక్షులు ఇంగ్లే కేశవ్, ఆంధ్ సమాజం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ కూడే కైలాస్, మార్కెట్ కమిటీ చైర్మెన్ ముఖాడే ఉత్తం, విష్ణు, మాధవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కుమురంభీం ఆసిఫాబాద్
3
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఆర్టీసీ డిపో జేఏసీ చైర్మన్ దివాకర్ అన్నారు. శనివారం డిపోలో కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న పీఆర్సీలను చెల్లించాలని, ఎన్నికలను వెంటనే నిర్వహించాలన్నారు. సీసీఎస్ డబ్బులను కేటాయించి ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. ఈనెల 9 నుంచి గాని ఆ తరువాత నుంచి కానీ జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో లక్ష్మణ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-రెబ్బెన



సింగరేణిలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఎంఓఏఐ నాయకులు కోరారు. శనివారం బెల్లంపల్లి ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. అదికారులందరికీ జీతంలో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే(పీఆర్‌పీ) 2022-23కు సంబందించినది కోల్ ఇండియాలో జూన్ -2024లో చెల్లిందన్నారు. సింగరేణి సంస్థలో ఇప్పటి వరకు చెల్లింపు చేయక పోవటం పట్ల అధికారులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. త్వరితగతిన పీఆర్‌పీ చెల్లింపుకు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఎంఓఏఐ కార్యదర్శి బి.వీరన్న, ఉపాధ్యక్షులు ఎం.రమేష్, ఉజ్వల్ కుమార్ బెహరాలు, సంయుక్త కార్యదర్శులు బి.నరేష్, దావూద్ అహ్మద్, కోశాధికారి ఎం.రవికుమార్, సంయుక్త కోశాధికారి మురళి మోహన్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ-వాంకిడి

మండలంలోని పాటగూడ గ్రామానికీ చెందిన మెంగు(39) మృతి చెందినట్టు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మెంగు మేస్త్రి పని ముగించుకొని వాంకిడి నుండి తిరిగి పాటగూడ గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. అతివేగంగా అజాగ్రత్తగా నడపుతూ ఎదురుగా వస్తున్న ఎడ్లబండిని ఢీ కొట్టాడు. దీంతో అతని చాతికి బలమైన గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఆసిఫాబాద్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతి భార్య కళావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

సాంకేతికతతో విద్యార్థులకు నాణ్యమైన బోధన

- జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి గమినియల్



నవతెలంగాణ-ఆసిఫాబాద్

విద్య వ్యవస్థలో పెరుగుతున్న సాంకేతికతతో విద్యార్థులకు మరింత నాణ్యమైన బోధన అందజేయాలని జిల్లా ఇన్‌చార్జి విద్యాధికారి గమీనియల్ సూచించారు. జిల్లా కేంద్రంలోని జనకాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాలోని అన్ని విషయాల ఉపాధ్యాయులకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డుపై జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఉపాధ్యాయుడు చాక్పీస్ వాడకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విద్యా బోధన చేయవచ్చన్నారు. ఇంరటాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ఉపయోగించుకొని విద్యాబోధన చేయడం ద్వారా విద్యార్థులలో అభ్యసన ఫలితాలు త్వరగా సాధించవచ్చని సూచించారు. అర్థవంతమైన విద్యా బోధన అభ్యసన ప్రక్రియలు నిర్వహించవచ్చన్నారు. జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఫ్లాట్ ప్యానెల్ బోర్డు సరిగా ఉపయోగించి విద్యార్థులకు గణితం, సైన్స్‌తో పాటు సాంఘిక శాస్త్ర బోధన కూడా నాణ్యతతో ఉండే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు భరత్, రవికుమార్, లాలాజీ, రాజు, శాంతి కుమార్, తిరుపతయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలతో పాటు ఉచిత విద్యను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ఆసిఫ్ అన్నారు. శనివారం కళాశాలలో అధ్యాపకులు, సిబ్బంది శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇంటర్ విద్యపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బోధనతో పాటు సౌకర్యాల గురించి వివరించారు. పదవ తరగతి అనంతరం ప్రభుత్వ కళాశాలలోనే ప్రవేశాలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు భుపెల్లి తిరుపతి, జి.రవి, కే.రమేష్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆదిలాబాద్-కరీంనగర్-నిజాంబాద్-మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డి ఎమ్మెల్సీ తన ప్రచారం చేపట్టారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రచార సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. హర్షవర్ధన్ రెడ్డితో కలిసి శాసనమండలిలో పనిచేస్తే మరిన్ని సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఎన్నికల నేపథ్యంలో కార్పొరేట్ శక్తులు ముందుకు వస్తున్నాయని వాటిని నమ్మకూడదని సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ పర్వతి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా పరిష్కారం కానీ జటిలమైన సమస్యలను పీఆర్టీయూ తెలంగాణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత స్వల్ప కాలంలో పరిష్కారం చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరింత సేవ చేయడానికి ఎమ్మెల్సీ అభ్యర్థికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర నాయకులు కటకం మధుకర్, రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య ఆడే ప్రకాష్, మంచిర్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, సూరినేని గంగాధర్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు నూర్‌సింగ్, నవీన్ యాదవ్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు తుకారం, జేఏసీ నాయకులు అజయ్ పాల్గొన్నారు.

అప్పుడు రద్దీగా.. ఇప్పుడు ఖాళీగా..

- శనివారం సంతలో ట్రాఫిక్ పై దృష్టి
- జిల్లా కేంద్ర ప్రజల ఆనందం





నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ పట్టణం జిల్లా కేంద్రంగా ఆవిరి గురించి ఎనిమిది సంవత్సరాలు పూర్తైన జిల్లా కేంద్రంలో రహదారులు ఇరుకుగా ఉండడం, ఇష్టరాజ్యాంగ పండ్ల వ్యాపారులు తమ పండ్ల బండ్లను నిలపడంతో వివేకానంద చౌక్, గాంధీ చౌక్‌తో పాటు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ వరకు శనివారం ప్రజలు నడిచే పరిస్థితి కూడా ఉండకుండా ఇబ్బందులు పడుతున్నారు. పోలీసులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ప్రజల సహకారం లేకపోవడంతో ట్రాఫిక్ నియంత్రణ ప్రజల ఇబ్బందులు తొలగించడం, నీటి మీద రాతల తయారైంది. అయితే ఆసిఫాబాద్ డిఎస్పీగా వచ్చిన చిత్తరంజన్‌తో పాటు సీఐ రవీందర్ ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి కేంద్రీకరించడంతో శనివారం ట్రాఫిక్ ఇబ్బందుల నుండి ప్రజలు కొంత బయటపడుతున్నారు.

అప్పుడు రద్దీగా.. ఇప్పుడు ఖాళీగా..

వివేకానంద చౌక్ చుట్టూ మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్న వ్యాపారులు బుట్టలు, తట్టలతో పాటు మొక్కజొన్న కంకులు పెడుతూ ఉండడంతో వాటిని కొనడానికి వచ్చిన వారితో చుట్టూ ప్రాంతం రద్దీగా ఉండేది. ట్రాఫిక్ నియంత్రణ కోసం బస్టాండ్ నుండి వివేకానంద చౌక్, గాంధీ చౌక్, పొట్టి శ్రీరాములు చౌక్, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ వరకు ప్రత్యేకంగా పోలీసులను ఏర్పాటు చేయడంతో వారు రోడ్డుపైన పెట్టే చిన్న వ్యాపారస్తులను అనుమతించకుండా పక్కకు స్థలాన్ని చూపుతున్నారు. దీంతో గతంలో రద్దీగా ఉండే ప్రాంతం శనివారం ఖాళీగా కనిపిస్తోంది.

శనివారం సంతలో ట్రాఫిక్‌పై దృష్టి

జిల్లా కేంద్రంలో జరిగే వారసంత ఆసిఫాబాద్ మండలంతో పాటు కెరమెరి, తిర్యాణీ, వాంకిడి, రెబ్బెన మండలాల్లోని వివిధ గ్రామాల నుండి వందల సంఖ్యలో ప్రజలు జిల్లా కేంద్రానికి వస్తారు. ప్రధాన ప్రాంతం కావడం దుకాణాల సముదాయాలు ఉండడంతో వివేకానంద చౌక్, గాంధీ చౌక్ ప్రాంతాలు రద్దీగా ఉంటాయి. ఇష్టరాజ్యాంగ వాహనాలు, పండ్ల యజమానులు తమ బండ్లను నిలపడంపై దృష్టి సారించిన పోలీసులు ఆ ప్రాంతంలో ప్రత్యేకంగా చౌరస్తా ఏరియాలలో గస్తీ నిర్వహిస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు కొంత తగ్గినట్టు కనిపిస్తోంది.

పోలీసుల చర్యలపై హర్షం

జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతంలో నివసించే ప్రజలు శనివారం రద్దీ నేపథ్యంలో బయటకు వెళ్లడానికి జంకేవారు. ఈ సమయంలో సీఐ రవీందర్ చొరవతో ట్రాఫిక్ నియంత్రణ కావడంపై ఈ ప్రాంత ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ఇదే విధానాన్ని కొనసాగించాలని కోరుతున్నారు.

మున్సిపాలిటీ సమన్వయంతో నియంత్రణ



బుద్దే రవీందర్, సీఐ

జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రాంతమైన వివేకానంద చౌక్ ఏరియాలో శనివారం ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. దీనిలో భాగంగా రానున్న రోజుల్లో మున్సిపాలిటీ అధికారుల సమన్వయంతో మరింత ట్రాఫిక్ నియంత్రణ కోసం కృషి చేస్తాము. పండ్ల వ్యాపారుల బండ్లను ఒకే చోటుకి తరలించేలా ప్రయత్నాలు చేస్తాం. దీనితో ట్రాఫిక్ పూర్తిగా నియంత్రణ సాధ్యమవుతుంది. ప్రజలు కూడా తమకు సహకారం అందించాలి.

'స్థానికం'లో గెలిచి సత్తా చాటండి

- అపుడు వేరే వారిని పార్టీలో చేర్చుకునే అవకాశమే ఉండదు
- బీఆర్ఎస్ శ్రేణులకు సూచించిన కేటీఆర్



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు నియోజకవర్గంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచి సత్తా చాటాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూచించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు శనివారం సిర్పూరు నియోజకవర్గం నుండి పార్టీ శ్రేణులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్‌కు వెళ్లి కేటీఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌లో ఆయన ప్రత్యేకంగా సమావేశమై నియోజకవర్గంలో పార్టీ బలోపేతంపై చర్చించారు. పార్టీ నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను విన్న తర్వాత కేటీఆర్ అరగంట పాటు మాట్లాడారు. ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై అసంతృప్తితో ఉన్నారని, కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి వెళ్లినా తన్నే పరిస్థితి ఉందని అన్నారు. సెక్యూరిటీ లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి వెళ్లినా అదే పరిస్థితి ఉంటుందన్నారు. సిర్పూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ముగ్గురున్నా, నలుగురున్న ఒక్కరికి కూడా నాలుగు ఓట్లు తీసుకువచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. సుదూర ప్రాంతం నుండి వచ్చిన మీ మనసులోని బాధను అర్థం చేసుకున్నానని, దీనిని నా బాస్ (కేసీఆర్) దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. నియోజకవర్గంలో ఏడు మండలాలున్నాయని, అన్నింటిలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసే విధంగా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ప్రవీణ్‌కుమార్ మీద నమ్మకం, కమిట్‌మెంట్‌తో హైదరాబాద్ వరకు ఎలా వచ్చారో, అదే కమిట్‌మెంట్‌తో మీరు పని చేస్తే సిర్పూరులో స్థానిక సంస్థలలో విజయం సాధించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. ఇదే జరిగితే మీ నియోజకవర్గంలో పార్టీలో రాజకీయపరంగా మీరు ఏ నిర్ణయం చేస్తే ఆ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు.

మాజీ ఎమ్మెల్యే రాకను అడ్డుకునేందుకేనా...

కాగా నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు శనివారం హైదరాబాద్‌కు వెళ్లి మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవద్దని చెప్పేందుకేననేది స్పష్టంగా అర్థమవుతోంది. కేటీఆర్ ప్రసంగానికి ముందు మాట్లాడిన నియోజకవర్గ నేతలంతా ఆ మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవద్దని కేటీఆర్‌కు సూచించారు. కొన్ని రోజులుగా మాజీ ఎమ్మెల్యే అనుచరులు వాట్సాప్ గ్రూప్‌లు, ఫేస్‌బుక్‌లలో బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లుగా ప్రకటించుకుంటున్నారని, ఇదే జరిగితే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. గతంలో ఆ మాజీ ఎమ్మెల్యే అరాచకాలకు పాల్పడి నియోజకవర్గంలో పార్టీని మంటగలిపాడని, ప్రస్తుతం అతన్ని ఎట్టి పరిస్థితులలో పార్టీలో చేర్చుకోవద్దని తమ వాదనలను గట్టిగానే వినిపించారు.

స్పష్టత లేని కేటీఆర్ ప్రసంగం

కాగా ఆ మాజీ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకుంటారా లేదా అనే విషయంలో కేటీఆర్ నుండి స్పష్టత రాలేదని అర్థమవుతోంది. అరగంట పాటు మాట్లాడిన కేటీఆర్ ఆ మాజీ ఎమ్మెల్యేను ఎట్టి పరిస్థితులలో పార్టీలో చేర్చుకునేది లేదని ఎక్కడా అనకపోగా, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సీట్లు గెలిచి వస్తే వేరే వారికి అవకాశం ఉండకుండా అన్ని దార్లు మూతపడతాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. 2014లో బీఆర్ఎస్ నుండి కావేటి సమ్మయ్య ఓడిపోవడం, వేరే పార్టీ నుండి గెలిచిన వ్యక్తిని రాజకీయ పునరేకీకరణ, స్థిరమైన ప్రభుతం ఉండాలనే ఉద్దేశ్యంతో పార్టీలోకి తీసుకోవడం జరిగిందని కేటీఆర్ అన్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఆ ఎమ్మెల్యే ఓడిపోయి మాజీ ఎమ్మెల్యేగా మారి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం జరిగింది. అవకాశవాది కాబట్టి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం సాధారణమని చెప్పిన ఆయన అలాంటి వారి గురించి ఎక్కువ ఆలోచించకుండా నియోజకవర్గంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాయకత్వంలో పార్టీ బలోపేతం గురించి ఆలోచించాలని కేటీఆర్ దిశానిర్దేశం చేశారే తప్ప కార్యకర్తలకు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడం ఆ పార్టీ నేతలను అయోమయానికి గురి చేసింది.

వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-రెబ్బెన

వార్షిక పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు బోధన అంశాలు, మెళకువలు, పాఠ్యాంశాలను బోధించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి వార్షిక పరీక్షలలో జిల్లాను ముందంజలో ఉంచాలని, ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తు సన్నద్ధం చేయలన్నారు. తరగతులకు గైర్హాజరు అయ్యే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి క్రమం తప్పకుండా విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా తరగతులు నిర్వహించాలని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. రిజిస్టర్లు, రికార్డులు, భూ భారతి (ధరణి) దరఖాస్తుల నిర్వహణను పరిశీలించారు. వివిధ రకాల ధ్రువపత్రాలకు అందిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్, విరాసత్, పాలు పంపకం కోసం వచ్చే స్లాట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి వివాదాలకు తావు లేకుండా పరిష్కరించాలన్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్ మోహన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఈవీఎంల రక్షణకు పటిష్టమైన చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల(ఈవీఎం) రక్షణ దిశగా సంబంధిత అధికారుల సమన్వయంతో పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాం వద్ద రక్షణ చర్యలు, గోదాంకు వేసిన సీల్, భద్రపరిచిన కంట్రోల్, బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లను భద్రపరిచిన తీరును సీసీ కెమెరాల ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రక్షణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది ఎల్లప్పుడు అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాలు ఎల్లవేళలా పని చేయాలని, సంబంధిత అధికాలు నిరంతరం పర్యవేక్షిస్తూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల పర్యవేక్షకులు సునీల్, డిప్యూటి తహసీల్దార్ శ్యాంలాల్, అధికారులు పాల్గొన్నారు.

కృత్యాధర బోధనతో ఆకర్షితులను చేయాలి



నవతెలంగాణ-కౌటాల

చదువుల పట్ల విద్యార్థులకు ఆసక్తి పెంచేల బోధనలతో పాటు కృత్యాధర బోధనలు అందిస్తు ఆకర్షితులను చేయాలని ఎంఈఓ గావుడే హన్మంతు ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు కుంభారి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. కౌటాల ప్రాథమిక పాఠశాలలో రాగి జావా ప్యాకెట్లను పరిశీలించి రోజు విడిచి రోజు అందిస్తున్నట్టు తెలుసుకున్నారు. దీనికి గాను హెచ్ఎం సీహెచ్ గణపతిని అభినందించారు. కుంభారి పాఠశాలలో 18 విద్యార్థులకు 16 మంది విద్యార్థులు హాజరు కావడంతో ప్రతిరోజు 100 శాతం హాజరు అవుతున్నారని ఉపాధ్యాయులు చెప్పారు. విద్యార్థులను ఆకర్షితులను చేస్తు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు దీక్షని అభినందించారు.

భవిష్యత్ తరాల కోసం అడవిని సంరక్షించాలి



నవతెలంగాణ-సిర్పూర్(టి)

భవిష్యత్ తరాల కోసం అడవిని సంరక్షించాలని ఫారెస్ట్ రెంజ్ అధికారి ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. అటవీశాఖ ఆధ్వర్యంలో వనదర్శిని కార్యక్రమంలో భాగంగా కాగజ్‌నగర్‌లోని ప్రభుత్వ అన్వర్ ఊర్దూ పాఠశాల విద్యార్థులు సిర్పూర్ రేంజ్ పరిధిలోని చింతకుంట అటవీ క్షేత్ర ప్రాంతంలో పర్యటించారు. అటవీ క్షేత్రంలో వన్యప్రాణుల సంరక్షణకు తీసుకుంటున్న జాగ్రత్తగా గురించి వివరించారు. సోలార్ కుంట, చెక్ డ్యాం, భూపాలపట్నం వ్యూ పాయింట్ తదితర ప్రదేశాలు చూపించారు. విద్యార్థులు అటవీ మార్గంలో పర్యటిస్తూ పలు చెట్లు, పక్షులు, జంతువుల అడుగులను ఆసక్తిగా గమనించారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణి సంరక్షణకు అటవీ సిబ్బంది చేస్తున్న పనుల, తీసుకుంటున్న చర్యల గురించి తెలియచేస్తూ అటవీ సంరక్షణ ప్రాధాన్యత గురించి వివరించారు. అనంతరం భవిష్యత్తు తరాల మనుగడకు అటవీ సంరక్షణలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ ప్రసాదరావు, బీట్ అధికారులు మల్లికార్జున్, రవీనా, వాచర్లు ఇర్ఫాన్, భీంరావ్, లింగన్న పాల్గొన్నారు.

టీపీఆర్టీయూ అభివృద్ధికి కృషి చేయాలి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పీఆర్టీయూ తెలంగాణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్వతి సత్యనారాయణ ఆధ్వర్యంలో సంఘం నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం తరపున ఉపాధ్యాయులకు సేవలు అందించాలన్నారు. వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు.

జిల్లా అధ్యక్షునిగా ఆడే ప్రకాష్

టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్షునిగా ఆడే ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ప్రధాన కార్యదర్శిగా తౌటం శ్యాంసుందర్, రాష్ట్ర కార్యదర్శిగా తిరుపతయ్య, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్‌గా మునిమడుగుల తిరుపతి ఎన్నికయ్యారు. వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు.

నవతెలంగాణ
మంచిర్యాల
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి



నవతెలంగాణ-లక్షెట్టిపేట

కాంగ్రెస్ అంటేనే పేదల పక్షపాతి అని, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు క్రమశిక్షణకు నిదర్శనమని 14వ వార్డు మాజీ కౌన్సిలర్ చింత సువర్ణ- అశోక్ కుమార్ మరోసారి రుజువు చేశారు. తమ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ తనయుడికి, వారి కుటుంబ సభ్యులలో మరొకరి పేర్లు రావడంతో వార్డ్ ఆఫీసర్ మానసతో తమ తనయుడు పేరును కుటుంబ సభ్యుని పేరుని తొలగింపజేశారు. ఇల్లు లేని నిరుపేదలు వార్డ్‌లో ఎందరో ఉన్నారని వారికి కేటాయించాలని కోరారు. ఈ విషయమై వార్డ్ మాజీ కౌన్సిలర్‌ని సంప్రదించగా మా ఎమ్మెల్యే అడుగుజాడల్లో మేము నడుస్తామని, నిరుపేదలకు, అర్హత గల వారికి ఇవ్వాలని అధికారులకు తెలియజేసినట్టు వారు తెలిపారు. మా విజ్ఞప్తిని స్వీకరించి మరో ఇద్దరు నిరుపేదలకు అవకాశం కల్పిస్తున్న వార్డ్ ఆఫీసర్ మానసకు కృతజ్ఞతలు తెలిపారు.

అటవీశాఖ ఆంక్షలు ఎత్తివేయాలని వినతి

నవతెలంగాణ-జన్నారం



వాహనాల రాకపోకలపై అటవీశాఖ విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని, మండల ప్రజలు శనివారం డీఎఫ్ఓ శివ ఆశిస్ సింగ్ వినతిపత్రం అందించారు. అటవీశాఖ విధించిన ఆంక్షల వల్ల ఉమ్మడిజిల్లా వాసులకు, ప్రత్యేకంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆంక్షల వల్ల అభివృద్ధి, ఉపాధి కోల్పోతున్నామని వెంటనే అటవీశాఖ ఆంక్షలు ఎత్తివేయాలని ప్రజలు కోరారు. లోకల్, నాన్ లోకల్ ప్రయాణికుల వాహనాలను 24 గంటలు అనుమతించాలని కోరారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అన్ని భారీ వాహనాల రాకపోకలను అనుమతించాలని విన్నవించారు. పర్యావరణ సెస్ పేరిట పన్ను వసూళ్లను వెంటనే నిలిపివేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన డీఎఫ్ఓ సమస్యను పరిష్కరిస్తామని, ప్రజలెవరు ఆందోళన చెందవద్దన్నారు.

ముప్పై ఏండ్ల వర్గీకరణ కలను నెరవేర్చిన సీఎం



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ముప్పై ఏండ్ల వర్గీకరణ కలను సీఎం రేవంత్ రెడ్డి నేరవేర్చారని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు లింగంపల్లి చంద్రయ్య అన్నారు. అసెంబ్లీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని సంబరాలు జరుపుకున్నారు. శనివారం అంబేద్కర్ చౌక్‌లో సీఎం రేవంత్, మంత్రుల చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లింగపల్లి చంద్రయ్య మాట్లాడుతూ మూడు దశాబ్దల క్రితం ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందన్నారు. అప్పటి నుంచి ఉద్యమంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయరని, ప్రభుత్వాలు, పాలకులు మారిన సమస్య పరిష్కరం కాలేదన్నారు. ఇటీవల అసెంబ్లీలో 1, 2, 3, 4 కేటగిరిలుగా విభిస్తు తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షనీయమన్నారు. సీఎంతో పాటు మంత్రులకు ధన్యవాదలు తెలిపారు. కార్యక్రమంలో చర్మకారుల సంఘం అధ్యక్షుడు బిక్కి గంగన్న, లక్ష్మణ్, దర్శనాల నగేష్, నసీంఖాన్, అశోక్, లాజర్, అశోక్, బిక్కి పొచ్చన్న, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి సహకారం అందిస్తా



నవతెలంగాణ-తాంసి

ఆలయాభివృద్ధికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శనివారం మండలంలోని రాంనగర్ గ్రామ సమీపాన గల రాముల గుట్టపై వెలసిన పురాతన చరిత్ర కలిగిన రామాలయాన్ని మాఘ శుక్ర ఏకాదశి వార్షికోత్సవం సందర్భంగా శనివారం నుంచి కొనసాగే జాతర సందర్భంగా ఎమ్మెల్యే కాలినడకన వెళ్లి దర్శించుకున్నారు. మొదటగా ఆలయ కమిటీ గ్రామస్తులు వేద పండితుల ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయం వరకు వెళ్లడానికి మెట్లను నిర్మించే విధంగా సహకారంతో పాటు ఆలయం పక్కన షెడ్డు నిర్మాణానికి సహకారం చేయాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు కోరిన విధంగా ఎమ్మెల్యే స్పందిస్తూ సీతారాము లక్ష్మణుల ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుతూ ఆలయాభివృద్ధి కోసం అన్ని విధాల సహకారం అందిస్తానని అన్నారు. జాతరకు విచ్చేయుచున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలకు ఇబ్బంది కలుగకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా గ్రామస్తులకు, ఆలయ కమిటీ సభ్యులకు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, ఆశన్న, సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రమణారెడ్డి, మహేందర్, లక్ష్మీపతి, అశోక్, ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహముద్‌ఖాన్ కాంగ్రెస్‌కు తీరని లోటు

- కాంగ్రెస్ నాయకులు సోయం బాపూరావు



నవతెలంగాణ-ఇచ్చోడ

ఇచ్చోడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సీనియర్ నాయకుడు మహముద్ ఖాన్ అకాల మరణం, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు సోయం బాపూరావు అన్నారు. ఇటీవల గుండెపోటుతో మహముద్‌ఖాన్ మృతి చెందిన విషయం తెలుసుకున్న సోయం బాపూరావు కాంగ్రెస్ నాయకులతో కలిసి శనివారం మండల కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి కాంగ్రెస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో చురుకైన పాత్ర పోషించిన మహముద్‌ఖాన్ ఇంకా లేరు అన్న విషయం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సత్యవతి కోటేశ్వర్, మండలాధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆసిఫ్‌ఖాన్, జలై జాకు, బోథ్ నియోజకవర్గ మైనార్టీ ఛైర్మెన్ ముస్తఫా, ఎస్సీ ఛైర్మెన్ కొత్తూరు లక్ష్మణ్, సీనియర్ నాయకులు మాధవ్ పటేల్, జనరల్ సెక్రటరీ చోలే ప్రభాకర్, టౌన్ ప్రెసిడెంట్ ఠాగూర్ విజయ సింగ్, మాజీ ఎంపీటీసీ జాహీద్, షాదుల్లా, పురుషోత్తంరెడ్డి పాల్గొన్నారు.

బహుజన శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-నిర్మల్‌టౌన్



బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ అనుబంధ బహుజన శ్రామిక మహిళా సంఘం నిర్మల్ జిల్లా కమిటి అధ్యక్షురాలిగా చంద్రకళ, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ కళ ఎన్నికైనట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. వీరితో పాటు మరో 24 మందినీ జిల్లా కమిటిలోకి తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ బహుజన శ్రామిక మహిళా కార్మికుల సమస్యలపై ఉద్యమిస్తామని తెలిపారు.

విద్యారంగ సమస్యలపై పోరుకు సిద్ధం

- నూతనంగా ఎన్నికైన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ



నవతెలంగాణ-నస్పూర్

ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రజనీకాంత్, రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా ఈదునూరి అభినవ్, అధ్యక్షుడిగా దాగం శ్రీకాంత్ ఎన్నికైయ్యారు. జిల్లా కేంద్రంలోని నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)5వ మంచిర్యాల జిల్లా మహాసభలు ఫిబ్రవరి 7, 8 తేదీలలో రెండు రోజులు పాటు అట్టహాసంగా నిర్వహించారు. జిల్లా నూతన కమిటీలో 15 మందినీ ఎన్నుకోవడంతో పాటు వారి స్థానాలను ప్రకటించారు. జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శిలుగా దినేష్, నిఖిల్, కమిటీ సభ్యులుగా హరిణి, హర్షిని, శ్రీజ, హేమలత, రత్నవీన, రాంపరేస్ సాయి, రాజ్ కుమార్, చరణ్ సాయి, జయప్రకాశ్, భారత్, నూతనంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తామని తెలిపారు. జిల్లాలో ఉన్న సంక్షేమ హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని ఈ మహాసభలలో తీర్మానాలు చేశారు. మంచిర్యాల జిల్లాకు ఒక ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలనీ, మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, పెండింగ్ స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలని ఈ మహాసభలలో తీర్మానించినట్టు తెలిపారు.



అభినవ్



శ్రీకాంత్

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు మొండిచేయి



నవతెలంగాణ-తాండూర్

బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని ఎంసీపీఐ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, ఎంసీపీఐ యూ నాయకులతో కలిసి బెల్లంపల్లిలోని మార్కెట్ చౌరస్తాలోగల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.50 లక్షల 65 వేల కోట్ల కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కనీసం కేటాయింపులు లేకపోవడం అన్యాయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బడ్జెట్ రూపొందించకుండా దోపిడి వర్గాలకు అనుకూలంగా బడ్జెట్ రూపొందించారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబానీల లాంటి కార్పొరేట్ శక్తుల కోసమే పనిచేస్తున్నదన్నట్లు కేంద్ర బడ్జెట్ కేటాయింపుల ద్వారా స్పష్టమవుతుందన్నారు. బడ్జెట్‌లో సామాజిక, సామాన్య ప్రజానీకానికి కేటాయింపులు జరగలేదని తెలిపారు. రైతులను కూలీలను కార్మికులను మహిళలను సామాజిక తరగతులను కేంద్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. దేశానికి వెన్నుముక లాంటి వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు నిధులు పెంచాల్సింది పోయి సబ్సిడీలు తగ్గించారని వాపోయారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి దొరకకుండా బడ్జెట్‌లో కోత విధించారని పంటల ధరలను నియంత్రణకు బడ్జెట్ కేటాయింపు లేవనన్నారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి, ఆరేపల్లి రమేష్, తొగరి రాహుల్, ధోనే కృష్ణ, ఆకాష్, రవి పాల్గొన్నారు.

గణిత ఫోరం ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



నవతెలంగాణ-జన్నారం

మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పలు ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. గత 15 సంవత్సరాల పబ్లిక్ పరీక్షలో వచ్చిన ప్రశ్నలను బహుళ ఇచ్ఛిక ప్రశ్నలపై క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కిష్టాపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆకుల అన్వేష్, వేల్పుల నరేందర్, కొత్త అనిల్, ద్వితీయ బహుమతి పాఠశాల బాదంపెల్లి పాఠశాలకు చెందిన జాడి శ్రీవాణి, బండ విజయలక్ష్మి, రాకేష్ తృతీయ బహుమతి చింతగూడ పాఠశాలకు చెందిన జె నిహారిక, నందిని, గంగ, భవన, నందిని విజేతలుగా నిలిచారు. సమావేశం అనంతరం గణిత ఉపాధ్యాయులుగా ఉండి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొందిన కిష్టాపూర్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న, కామనపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, కవ్వాల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మురిమడుగు ప్రధానోపాధ్యాయులు అజయ్, ఉన్నత పాఠశాల గర్ల్స్ జన్నారం ఉపాధ్యాయులు రామన్న, తపాలపూర్ ప్రధానోపాధ్యాయులు మురళీధర్‌లను గణిత ఫోరం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గణిత ఫోరం సభ్యుడు జాడి రాజన్న, ఆర్ విద్యాసాగర్, గోవర్ధన్, దేవ్ సింగ్, కందుల తిరుపతి పాల్గొన్నారు.



వేలాల జాతరలో విక్రయాల కోసం వేలంపాట

- ఆలయానికి రూ.15.27 లక్షల ఆదాయం



నవతెలంగాణ-జైపూర్

మహాశివరాత్రిని పురస్కరించుకుని వేలాల మల్లిఖార్జున స్వామి జాతరలో పలు విక్రయాల కోసం శనివారం వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటల ద్వార ఆలయానికి రూ.15 లక్షల 27 వేల ఆధాయం సమకూరిందని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి విద్యాసాగర్ తెలిపారు. జైపూర్ ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామస్థులతో కలిసి బహిరంగ వేలం పాటలు నిర్వహించారు. ఈ నెల 26 నుండి 28 వరకు వేలాల గ్రామంలో నిర్వహించే జాతరలో కొబ్బరి కాయల విక్రయానికి రూ.4.68 లక్షలకు సుందిళ్ల దేవయ్య వేలం దక్కించుకున్నారు. అదేవిదంగా వాహణాల పార్కింగ్ రూ.3.56 లక్షలకు వేముల తిరుపతి గౌడ్, బోలుపేలాల విక్రయం కోసం రూ. 60 వేలతో సంతోష్, లడ్డు ప్రసాదం విక్రయించేందుకు రూ. 4.23 లక్షలతో బండ ప్రసాద్, గుట్టపైన లడ్డు విక్రయం కోసం రూ.2.20 లక్షలతో బొల్లంపల్లి భూమయ్య వేలం పాట దక్కించుకున్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-జన్నారం

ఢిల్లీలో భారీ మెజార్టీతో బీజేపీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్న సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ నియోజకవర్గ నాయకులు రితేష్ రాథోడ్, మండల అధ్యక్షుడు గుండవరపు మధుసూదన రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రజలకు నేరుగా అందుతున్నాయన్నారు. మూడుసార్లు గెలిచిన ఆప్ ప్రభుత్వాన్ని ప్రజలు విస్మరించారన్నారు. మోడీ దేశాన్ని ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు గోలి చందు, బద్రి నాయక్, ప్రేమ్ సాగర్, రాగుల సూర్యం, లక్ష్మీరాజం, నరేష్, మహేష్ పాల్గొన్నారు.

సీఎండీ పదవీ కాలం పొడిగింపు



నవతెలంగాణ-జైపూర్

సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ నాయక్ పదవీ కాలం మరో ఏడాదికి పొడగించడం శుభసూచికమని తెలిపిన ఎస్టీపీపీ అధికారుల బృందం, గత ఏడాది మాధిరిగా నిర్ణీత ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించుటకు నిరంతం కృషి చేస్తామని పేర్కొంటున్నారు. 2024 డిసెంబర్‌లో పదవీ విరమణ పొందాల్సిన సీఎండీ ఎన్ బలరామ్ నాయక్ పదవీ కాలాన్ని మరో ఏడాదికి పొడిగించిన సంధర్భంగా కోల్‌మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇడియా ఆధ్వర్యంలో ఎస్టీపీపీ అధికారులు సీఎండీ కార్యాలయానికి శనివారం లేఖ పోస్టు చేశారు. పెండింగ్ సమస్యల పరిష్కారంలో జరుగుతున్న నిర్లక్ష్యం పట్ల దృష్టి సారించాలని లేఖలో పేర్కొన్నారు. 2024 నవంబర్ 25న అధికారుల సంఘంతో జరిగిన నిర్మాణాత్మకమైన సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. సింగరేణి సంస్థ భవిష్యత్తు పురోభివృద్ధి, ఉత్పత్తి లక్ష్య సాధనకు నిర్దేశకత్వం చేసే అతి ముఖ్యమైన ఫంక్షనల్ డైరెక్టర్స్ విషయంలో కొనసాగుతున్న అనిచ్చిత స్థితి తొలిగేలా నిర్ణయం తీసుకోవల్సిన అవసమరమని గుర్తు చేశారు.

పోలీసులు ఆత్మస్థైర్యంతో మెలగాలి

- మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్



నవతెలంగాణ-మంచిర్యాల

పోలీసులు ఆత్మ స్థైర్యంతో మెలగాలని అనేక సవాళ్లతో కూడిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని డీసీపీ ఏ భాస్కర్ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ప్రయివేట్ ఫంక్షన్ హాల్‌లో టచ్ ఆస్పత్రి ఆధ్వర్యంలో పోలీసులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగంలో ఒత్తిడి ఉంటుందని ప్రజలకు రక్షణ కల్పించే పోలీస్ శాఖలో ఇంకా ఎన్నో ఒత్తిళ్లకు లోనవుతూ అవన్నీ తట్టుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఎటువంటి మానసిక ఒడిదుడుకులకు లోనవ్వకుండా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని అన్నారు. పోలీస్ శాఖలో పని చేస్తూన్న పలువురు అధికారులు ఇటీవల గుండె పోటు తో మరణించారని వారిని కోల్పోవడం బాధాకరం అన్నారు. ప్రతి రోజు వ్యాయామం చేసి ఆరోగ్యాన్ని కాపడుకోవాలన్నారు. సవాళ్ళతో కూడిన పోలీస్ శాఖలో ప్రతి ఒక్కరు సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో టచ్ హాస్పిటల్ వైద్యులు రాజేష్ సిబ్బందితో పాటు మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు రవి కుమార్, వెంకటేశ్వర్లు, సీఐలు ప్రమోద్ కుమార్, ఆకుల అశోక్, నరేష్ కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

నస్పూర్ : శ్రీరాంపూర్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, రిసెప్షన్, లాకప్, మెయిన్ బ్యారేజ్, టెక్నికల్ రూమ్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి విధులకు సంబంధించిన పలు సూచనలు చేశారు. అలాగే సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎల్లవేళలా ఫిర్యాదులు స్వీకరించడం బాధితుల ఫిర్యాదుపై సత్వరం స్పందించి సేవలందించాలని సూచించారు. శ్రీరాంపూర్ ఏరియాలో క్రైమ్ రేట్ తగ్గిందని, ఇది ఇలాగే కొనసాగించాలని పోలీసులకు సూచించారు. అలాగే దొంగతనాలపై ఉక్కు పాదం మోపాలని, ప్రతి ఏరియాలో సీసీ కెమెరాలను అమర్చే విధంగా ప్రజలను చైతన్య పరచాలన్నారు. యువతకు మత్తు పదార్థాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా ఊరికి వెళ్ళినప్పుడు సమాచారం అందిస్తే గస్తీ ఎక్కువగా ఉంటుందని, దొంగతనాలును అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, ఎస్ఐలు సంతోష్, లక్ష్మీ ప్రసన్న ఉన్నారు.



నస్పూర్

పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-సిర్పూర్(టి)



మండలంలోని హుడికిలి గ్రామశివారులో పోలీసులు దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న వారిని పట్టుకున్నారు. ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. సమాచారం మేరకు మండలంలోని హుడికిలి గ్రామ శివారులో కొంతమంది పేకాట ఆడుతున్నారు. పోలీసులకు చూసి కొందరు వ్యక్తులు పారిపోయారు. వారిలో పాల్ రమేష్, ఎల్ములే సాగర్‌ను పట్టుకుని విచారించారు. మొత్తం తొమ్మిది మంది పేకాట ఆడుతున్నట్లు తెలిసింది. మరో ఏడుగురు కిర్మిరే బాపురావు, చౌదరి సాయినాథ్, చౌదరి బంర్, చౌదరి ప్రవీణ్, కిర్మిరే నవీన్, కుర్సంగి మారుతి, చందన్‌కర్ సుధాకర్ పారిపోయారు. మొత్తం 9 మందిపై కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి రూ.800 నగదు, ఒక సెల్ ఫోన్, రెండు పేకాట సెట్స్ స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన గోక మహేందర్‌రెడ్డి, రుయ్యాడి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంగాధర్ తండ్రి మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం బాధిత కుటుంబాలను పరామర్శించారు. వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు కేదారేశ్వర్‌రెడ్డి, రమాకాంత్, తోట వెంకటేష్, అభిరామిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, మాటూరి మల్లేష్, పలువురు ఉన్నారు.

ముఖ్యమంత్రి చిత్రపటానికి బీసీల పాలాభిషేకం



నవతెలంగాణ-ఆసిఫాబాద్

శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీఓ విడుదల చేసిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయ ఆవరణలో బీసీ సంఘం నాయకుడు మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్ ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనాభాలో ఎక్కువగా ఉన్న బీసీలకు శాసనసభలో రిజర్వేషన్ కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన మాట నెరవేర్చుకుందన్నారు. కులగణన సర్వేలో వచ్చిన నివేదిక ఆధారంగా రిజర్వేషన్ కల్పించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలంత కాంగ్రెస్‌తోనే ఉంటారని పునరుద్ఘాటించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండా శ్యాం, బీసీ సంఘం రైతు అధ్యక్షుడు మారుతి పటేల్, మాజీ సర్పంచ్ దత్తు, శంకర్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, నాయకులు బసవయ్య, వినోద్, ధర్మయ్య, తిరుపతి, అసద్ పాల్గొన్నారు.

అశోక్‌కుమార్‌ను గెలిపించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కరీంనగర్, మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్ శాసనమండలి ఉపాధ్యాయ నియోజకవర్గ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వై. అశోక్‌కుమార్‌ను గెలిపించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు రామేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యలు పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్ బలపర్చిన టీపీటీఎఫ్ అభ్యర్థి అశోక్‌కుమార్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకోవాలని కోరారు.

నూతన ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-నార్నూర్

జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా మండలంలోని తాడిహత్నూర్ గ్రామానికి చెందిన చింతావార్ రాజేశ్వర్ రెండు రోజుల క్రితం నియమితులయ్యారు. శనివారం గ్రామంలో వివిధ సంఘాల నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. నమ్మకంతో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా నియమించినందుకు తన వంతు సమాజ అభివృద్ధికి కృషి చేస్తానని రాజేశ్వర్ పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో నాయకులు జాదవ్‌రెడ్డి నాయక్, కోటగిరి విశాల్, కేంద్రే గణపతి ఉన్నారు.

ఆరోగ్య పరిరక్షణపై అవగాహన

నవతెలంగాణ-రెంజల్

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిలకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతూ ఉంటారని, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆర్‌బీఎస్‌కే డాక్టర్ విజయభాస్కర్ స్పష్టం చేశారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రక్తహీనతపై పరీక్షలు నిర్వహించి 80 మంది విద్యార్థులకు పరీక్ష చేశారు. కొంతమంది విద్యార్థులను పరీక్షించిన ఆయన మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు దగ్గర పడుతుండటంతో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురవుతూ సమయపాలనను పాటించకపోవడం వల్లే వారికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. సమయానుకూలంగా పౌష్టికాహారాన్ని తీసుకుంటూ సమయం పాటించాలన్నారు. రాత్రులలో ఎక్కువ సమయాన్ని వృథా చేయవద్దని అన్నారు. చదివే కొద్దిసేపైనా మనసుపెట్టి చదువుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకురాలు శ్యామల, ఆరోగ్య కార్యకర్త మంజుల, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు శిల్ప, స్వప్న, సుజాత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-గాంధారి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. ఎస్సై ఆంజనేయులు వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో బాన్సువాడలో నివాసముంటున్న షేక్ అహ్మద్ (32) తన సొంత గ్రామమైన గండివేట గ్రామానికి వచ్చి తిరిగి వెళుతుండగా గాంధారి మండలంలోని మొండిసడక్ గ్రామ శివారులో గ్రామం దాటిన తర్వాత షాదుల్లా ఉసేని దర్గా వద్ద వెనుక నుంచి వస్తున్న టాటా బెస్ట్ వెహికల్ టీఎస్ 28జి 4383 అనే వాహనం ఢీకొట్టడంతో షేక్ అహ్మద్ తలకు తీవ్రమైన గాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. భార్య సమ్రీనా బేగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

శుద్ధి జలం తాగితేనే ఆరోగ్యం

నవతెలంగాణ-లింగంపేట్

గ్రామీణ ప్రాంత ప్రజలు శుద్ధి జలానికి అలవాటు పడాలని ఆరోగ్యంగా ఉంటారని ప్రముఖ శాస్త్రవేత్త రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకులు డాక్టర్ పైడి ఎల్లారెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని పైడి ఎల్లారెడ్డి ట్రస్ట్‌వారి ఆధ్వర్యంలో పోల్కంపేట్ గ్రామంలో నూతనంగా వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛమైన తాగునీరుకు అలవాటు పడితే ఆరోగ్యంగా ఉంటారన్నారు. కలుషిత నీటితో ప్రజలు రోగాల బారిన పడి వేల రూపాయలు ఆస్పత్రిలో పోగొట్టుకుంటున్నారన్నారు. గ్రామంలో శుద్ధి జలం ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు శాలువా కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయవాది మార్కండేయులు, గ్రామ తాజా మాజీ సర్పంచ్ పద్మా నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ రామానుజాచారి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణమూర్తి, దివిటి రమేష్, బొందయ్య, యాదగిరి గ్రామస్తులున్నారు.

నులిపురుగుల నివారణకు కృషి చేద్దాం

- అపరిశుభ్రతతో పురుగుల వృద్ధి
- రేపు జాతీయ నులి పురుగుల దినోత్సవం
- ఏర్పాట్లు చేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ



నులిపురుగులు మాత్రలు వేస్తున్న జిల్లా కలెక్టర్ (ఫైల్)

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల కనీస కర్తవ్యం. భవిష్యత్‌లో పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారైతేనే వారిలో నైపుణ్యాభివృద్ధి పెంపొందుతుంది. అందుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సి ఉంది. పిల్లల్లో పోషకాహారలోపం, రక్తహీనత తగ్గించడం, శారీరక, మానసిక అభివృద్ధికి తోడ్పాటునందించాలి. అందుకోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలను తయారు చేస్తోంది. ఆరోగ్య సమాజ ఏర్పాటులో భాగంగా ప్రభుత్వం వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో 1-19 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు చర్యలు చేపట్టారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలు 1,67,000 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీనిపై కలెక్టర్ వెంకటేష్ ధోత్రే కూడా అధికారులతో సమీక్ష నిర్వహించి విజయవంతం చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

ఈ నెల 10న నిర్వహించే జాతీయ నులి పురుగు నివారణ దినోత్సవం రోజు విద్యార్థులకు ఆల్బెండజల్ మాత్రలు వేసేందుకు అధికారులు సిద్ధమయ్యారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది ఉదయం నుంచి సాయంత్రం వరకు మాత్రలు అందించనున్నారు. అంతేకాక విద్యనభ్యసించని వారికి ఆశా కార్యకర్తలు మాత్రలు అందించే విధంగా చర్యలు చేపట్టారు. ఆరోజు మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 17న మరోసారి మాత్రలు వేసే విధంగా ప్రణాళికను రూపొందించారు.

అపరిశుభ్రతతోనే నులిపురుగుల వ్యాప్తి

అపరిశుభ్రతతోనే నులిపురుగులు పిల్లలకు సంక్రమిస్తాయి. ముఖ్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే నులిపురుగులు వ్యాపిస్తాయి. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలి. గోర్లు పెరిగినపుడు వెంటనే కత్తిరించుకోవాలి. అలా చేయకపోవడం వల్ల వాటిలో మట్టి చేరి అనారోగ్యానికి కారణమవుతోంది. అదేవిధంగా పరిశుభ్రమైన నీటిని తాగాలి. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయడం వల్ల కూడా నులిపురుగులు వ్యాప్తి చెందే అవకాశముంది. భోజనం చేసేటప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలి. ఆహార పదార్థాలపై ఎప్పుడూ మూతలు కప్పి ఉంచాలి.

నులిపురుగుల వల్ల అనర్థాలు

నులిపురుగుల వల్ల పిల్లలకు అనేక అనర్థాలు కలుగుతాయి. ముఖ్యంగా 1-19 సంవత్సరాల వయస్సున్న వారిలో రక్తహీనత, పోషకాహారలోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపులోనొప్పి, వ్యాధినిరోధక శక్తి తగ్గడం, వికారం, వాంతులు, మలంలో రక్తం, అతిసారంతో పాటు మరికొన్ని ఇబ్బందులు తలెత్తుతాయి.

నిర్మూలకు చేపట్టాల్సిన కార్యక్రమాలు

పిల్లల్లో మూడు రకాల పురుగులు ఉండే అవకాశం ఉంది. ఏలికపాములు, నులిపురుగులు, కొంకిపురుగులు వీటిని నిర్మూలించేందుకు ఆల్బెండజోల్ మాత్రలను తీసుకోవాలి. 1-2 సంవత్సరాల వయస్సు గలవారు 200ఎంజీ మాత్రను, మిగతావారు 400 ఎంజీ మాత్రను వేసుకోవాలి. భోజనం తర్వాత వేసుకోవచ్చు. మాత్రలు వేసుకున్న ఒక, రెండు రోజుల్లో నులిపురుగులు ఉంటే మలవిసర్జన ద్వారా బయటకు వెళ్తాయి. ఈ మాత్రలను దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులు, ఇతర వ్యాధులకు మందులు వాడుతున్న వారు వేసుకోకూడదు. నులిపురుగులున్న వారికి మాత్రలు వేసుకుంటే వికారం, వాంతులు అవుతాయి. అదే విధంగా స్వల్పంగా జ్వరం వచ్చే అవకాశముంది. దానికి భయపడాల్సిన అవసరం లేదు.

డీవార్మింగ్‌డేను విజయవంతం చేయాలి



సీతారాం, జిల్లా వైద్యాధికారి

ఈ నెల 10న నిర్వహించే జాతీయ డీవార్మింగ్ డే సందర్భంగా జిల్లాలో 1-19 ఏండ్ల పిల్లలందరికీ నులిపురుగుల నిర్మూలన కోసం ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా పంపిణీ చేస్తున్నాం. ఈ మందుల పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు ఈనెల 10న తమకు కేటాయించిన ప్రాంతాల్లో మందులు పంపిణీ చేయాలి. జిల్లాలో ఏడాది నుంచి 19 ఏండ్ల వయస్సు ఉన్నవారు 1,67,000 మంది చిన్నారులున్నట్టు గుర్తించాం. ఆరోజు అందుబాటులో లేనివారికి ఈ నెల 17న మాత్రలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-రెబ్బెన



గంగాపూర్ గ్రామంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాటు చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం ఎస్పీ డీవీ.శ్రీనివాసరావు, ఏఎస్పీ చిత్తరంజన్, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, డీఎస్పీ కరుణాకర్‌తో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 11,12,13 తేదీలలో నిర్వహించే ఉత్సవాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో



మందులు, మాస్కులు, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ తాగునీరు సౌకర్యం కల్పించాలన్నారు. జాతరలో ఎప్పటికప్పుడు సానిటేషన్ చేపట్టాలని డీఎల్పీఓను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యు శాఖ అధికారులకు సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా శాంతి భద్రతలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇద్దరు డీఎస్పీల పర్యవేక్షణలో 300 మంది పోలీస్ సిబ్బందిని నియమించామని తెలిపారు. అవాంఛనీయ ఘటనలుజరగకుండా ముందస్తుగా బందోబస్తును చేపడుతామన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ సీతారాం, డీఎల్పీఓ హుమార్ హుస్సేన్, తహసీల్దార్ రామ్మోహన్, ఎంపీడీఓ శంకరమ్మ, పంచాయతీరాజ్, విద్యుత్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుర్తింపు ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

2014 నుండి సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘాలకు ఎన్నికలు నిర్వహించలేదని, దాని కారణంగా కార్మిక సమస్యలు పరిష్కరించబడటం లేదని బీఆర్ఎస్ అనుబంధ ది సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు అంబాలే ఓదేలు అన్నారు. శనివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు యూనియన్ తరపున రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌తో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యాజమన్యం సంఘాలకు ఎన్నికలు నిర్వహించని కారణంగా కార్మికులు శ్రమదోపిడి గురవుతున్నారన్నారు. యాజన్యం చెప్పిందే చట్టంగా మారుతుందన్నారు. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఉద్యోగ భద్రత లేక భయం భయంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. మిల్లు ప్రారంభమై ఏడు సంవత్సరాలు కావస్తున్నా కనీస సౌకర్యమైన క్యాంటీన్ ఏర్పాటు చేయలేదన్నారు. గతంలో కార్మికులు అనుభవించిన సంవత్సర సెలవులలో కోత విధించారని, ప్రొడక్షన్ లోనును బంద్ చేశారని కేటీఆర్‌కు వివరించారు. మిల్లు యాజమాన్యం ఎన్నికల నిర్వహణను అడ్డుకుంటూ కార్మికులకు ద్రోహం చేస్తుందన్నారు. స్పందించిన కేటీఆర్ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలకు లేబర్ అధికారులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇందులో యూనియన్ ప్రధాన కార్యదర్శి రాఘులయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ లెండ్గూరే శ్యాంరావు, మోయినోద్దీన్, గోగర్ల కన్నయ్య, నియోజకవర్గ నాయకులున్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

వేసవి కాల ప్రణాళికలో భాగంగా ఆసిఫాబాద్ పట్టణంలోని దస్నాపూర్ ప్రాంతాల్లో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు నేపథ్యంలో నేడు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆసిఫాబాద్ రూరల్ విద్యుత్ ఏఈ ఊర్మిళ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని గుండి, గోవిందపూర్ గ్రామాల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలన్నారు. అదే విధంగా వేసవిలో ఎక్కువ శాతం విద్యుత్ సమస్యలు తలెత్తుతాయన్నారు. ప్రయివేట్ వ్యక్తులతో కాకుండా విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి



నవతెలంగాణ-బజార్‌హత్నూర్

గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలని మాజీ ఎంపీ సోయం బాపురావు అన్నారు. శనివారం మండలంలోని చింతలసాంగ్వీ గ్రామంలోని ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర కబడ్డీ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొన్నప్పుడే మానసిక వికాసం, శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. నేర్చు కోవాలనే కోరిక, ఆడి గెలవాలనే పట్టుదల ఉంటే పల్లె నుంచి కూడా జాతీయ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు మల్లెపూల నర్సయ్య, మునేశ్వర్ నారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పోరెడ్డి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల కన్వీనర్ జల్కె పాండురంగ్, నాయకులు శివుడు, శేఖర్, గ్రామస్తులు భీంరావ్, హన్మంతు, జగదీష్, లక్ష్మణ్, భూమన్న, మారుతి, ఆదివాసీ యూత్ అధ్యక్షుడు సిడాం సుభాష్, యూత్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.



14న హీరాసుక జయంతిని జయప్రదం చేయండి



నవతెలంగాణ-ఉట్నూర్

మండలంలోని ఎక్స్ రోడ్ గ్రామంలో ఆదివాసీ ప్రదాన్ సమాజ్ భవన్‌లో 14న జరుపుకునే గోండి ధర్మ గురు హీరాసుక జయంతిని జయప్రదం చేయాలని ఆదివాసీ ప్రదాన్ సమాజ్ నాయకులు తెలిపారు. పాత ఉట్నూర్‌లో శనివారం మీడియా సమావేశంలో సమాజ్ మండల అధ్యక్షులు కనక సంతోష్, కార్యదర్శి సోయం రాందాస్ మాట్లాడారు. ఆదివాసీ ప్రదాన్ సమాజ్‌కు చెందిన మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, రాయి సెంటర్ మేడిలు, పటేళ్ళు, ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ ప్రదాన్ సమాజ్ గౌరవ అధ్యక్షులు మడావి దత్తు, కోశాధికారి పుర్క గజానంద్. సంయుక్త కార్యదర్శి బాలాజీ, ఆత్రం వెంకటేష్, ప్రచార కార్యదర్శి మారుతి, గేడం నిరంజన్ పాల్గొన్నారు.

పాదయాత్ర భక్తులకు ఎమ్మెల్యే సహకారంతో బస్సు సౌకర్యం

నవతెలంగాణ-మద్నూర్

ఈనెల 9న ఆదివారం ఉదయం 6 గంటల నుంచి మద్నూర్ మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభమయ్యే భక్తుల పాదయాత్ర నసురుల్లాబాద్ సమీపంలోని శ్రీసాయిబాబా ఆలయం నెమలికి చేరుకుంటుంది. ఈ పాదయాత్రలో చిన్న పెద్ద మహిళలు పురుషులు తేడా లేకుండా వందల సంఖ్యలో పాల్గొననున్నారు. ఏడాదికేడాది పాదయాత్ర భక్తుల సంఖ్య పెరుగుతూ వస్తుంది. మద్నూర్ నుంచి పాదయాత్రగా నెమలి గ్రామంలోని శ్రీ సాయిబాబా ఆలయానికి చేరుకొని దర్శించుకున్న అనంతరం తిరిగి వచ్చే భక్తులకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు సహకారంతో బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు తెలిసింది. పాదయాత్ర భక్తుల కోసం బస్సు సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యేకు శ్రీ సాయిబాబా పాదయాత్ర భక్తులు అభినందనలు తెలియజేశారు.

వధూవరులను ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి పట్టణం (4వ వార్డు) పోసానిపల్లి గ్రామానికి చెందిన ఎల్లారెడ్డి మున్సిపల్ వాటర్‌మెన్ మొగులయ్య కుమార్తె వివాహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని (4వ వార్డు) పోసానిపల్లి గ్రామంలో ఘనంగా వివాహం నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తు ఆశీర్వాదించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ సంతోష్, పోసానిపల్లి లింగం, గ్రామస్తులు తదితరులున్నారు.

సీఎంకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ కృషి ఫలితంగా ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డికి మండల మాదిగలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఎన్నో పోరాటల తరువాత తమ కల సకారం అయిందన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దబూరి గంగారం, నాయకులు గండ్యటం సాయిలు, అంబేద్కర్ సంఘం కార్యాలయ సభ్యులు, కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.